కోర్టుకు హాజరైన ఆదివాసీ నాయకుడు

బోథ్, నవంబర్ 8: చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప నగేశ్ స్పష్టం చేశారు. శుక్రవారం బోథ్ కోర్టుకు హాజరయ్యారు. తుడుందెబ్బ ఉద్యమంలో ఇచ్చోడ పోలీసులు పెట్టిన కేసులో భాగంగా కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

ఉట్నూర్, నవంబర్ 8 : ఆధ్యాత్మికతతోనే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని ఆదిలాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ఆసిఫాబాద్ నుంచి ప్రారంభమైన పండరిపూర్ యాత్ర శుక్రవారం ఉట్నూర్‌కు చేరుకుంది. పల్లకీ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసంలో ఆడే తుకారాం మహారాజ్ ఆధ్వర్యంలో విఠల్ రుక్మాయి పండర్‌పూర్ యాత్ర ప్రారంభిస్తారన్నారు. 11వ తేదీన ఆదిలాబాద్ చేరుకుని అక్కడి నుంచి పండరిపూర్‌కి ప్రత్యేక రైలును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో రాంచందర్, రమేశ్, రవి, మారుతి, అశోక్, గోపి, రమేశ్, భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలో విద్యార్థిని ప్రతిభ

నార్నూర్, నవంబర్ 8 : సమగ్ర గిరిజన సంస్థ ఐటీడీఏ ఉట్నూర్ ఆదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడోత్సవాల్లో నార్నూర్‌లోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలోని విద్యార్థిని జాదవ్ మౌనిక యూ -14 బాలికల విభాగంలో క్యారం బోర్డు పోటీలో ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతిని గెలుపొందింది. శుక్రవారం విద్యార్థిని ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, వార్డెన్ పవార్ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రయోగాత్మక విద్యపై దృష్టి సారించాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 8: విద్యార్థులు ప్రయోగాత్మక విద్యపై దృష్టి సారించాలని ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ సిద్ధ పద్మ అన్నారు. శుక్రవారం నిర్మల్‌లోని మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ద్వారా ప్రయోగాలతో కూడిన తరగతి నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కలలో పిండి పదార్థం ఉందా అనే విషయాన్ని విద్యార్థులు ప్రయోగం ద్వారా తెలుసుకున్నారు. రాజకుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు లేక.. మూతపడ్డ పాఠశాలలు

నార్నూర్, నవంబర్ 8 : గాదిగూడ మండలం పూనగూడ, అల్లిగూడ, మారేగావ్, కునికాసా, కొలాం బుద్ధగూడ ఐటీడీఏ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించకపోవడంతో మూతపడ్డాయని ఆదివాసీ సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 100 మందికిపైగా విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమవుతున్నట్లు ఆరోపిస్తున్నారు. మూతపడ్డ పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించి బోధన కొనసాగించాలని ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందించిన ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. కనీసం తమ పిల్లలను పట్టణ ప్రాంతాలకు పంపించి చదువు అందించాలన్న ఆర్థిక సోమతలేదని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. ఇప్పటికైన ఐటీడీఏ పీవో స్పందించి ఐటీడీఏ పరిధిలోని మూతపడిన పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించి గిరిజన పిల్లలకు విద్యను అందించాలని ఆదివాసీ సంఘాల నాయకులు, ఆయా గ్రామల ప్రజలు కోరుతున్నారు.

పూనగూడలో మూసివేసి ఉన్న గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల

పీవో దృష్టికి తీసుకెళ్లాం..

ఐటీడీఏ పరిధిలోని మూతపడ్డిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని ఇటీవల పీవో దృష్టికి తీసుకెళ్లాం. కానీ ఇప్పటి వరకు స్పందించడం లేదు. ఇక్కడ గిరిజన పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. ఐటీడీఏ పీవో స్పందించి ఉపాధ్యాయులను నియమించాలని వేడకుంటున్నాం.

-పెందూర్ సంతోష్,
ఏఎస్‌యూ ప్రధాన కార్యదర్శి, గాదిగూడ మండలం

విద్యార్థులు ప్రణాళికతో చదవాలి

బోథ్, నవంబర్ 8 : విద్యార్థులు ప్రణాళికబద్ధంతో చదివితే అనుకున్నది సాధించవచ్చవని సీనియర్ ఐఏఎస్ అధికారి బొమ్మకంటి రాజేందర్ అన్నారు. శుక్రవారం కౌఠ(బీ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. తను పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కావద్దన్నారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల భవనాన్ని పూర్తి చేయించడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తయ్యేలా చూస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శశిధర్ రెడ్డి, సిబ్బంది ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్, విశ్రాంత ఉపాధ్యాయులు వై వినాయక రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గంగాధర్, రవీందర్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ సబ్ జూనియర్ పోటీలు ప్రారంభం

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 8: నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ఏడవ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీలను మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని 24 జిల్లాలోని క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలోనెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు విక్రమ్ ఆదిత్యరెడ్డి, అతిథులు కిషన్, కిశోర్, రాష్ట్ర కార్యదర్శి మోహన్, ఆర్గనైజర్ గంగాధర్, ఉపాధ్యక్షుడు భూమన్న, ఎస్జీఎఫ్ కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఖాజాఖాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

గురుకులాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలి

ఆర్‌సీవోను సన్మానిస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్

ఉట్నూర్ రూరల్, నవంబర్ 8 : గురుకులాల్లో సమస్యలు తలెత్తకుండా చూడాలని బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ అన్నారు. శుక్రవారం గిరిజన గురుకులాల ఆర్‌సీవోగా బాధ్యతలు చేపట్టిన ఆగస్టిన్‌ను మర్యాదపూర్వకంగా నాయకులతో కలిసి సన్మానించారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ సోషల్ మీడియా నాయకుడు బాబాశ్యాం, దినేశ్, క్రాంతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ స్టేషన్ తనిఖీ

మాట్లాడుతున్న డీఎస్పీ జీవన్ రెడ్డి

ఎదులాపురం, నవంబర్ 8: ఆదిలాబాద్‌లోని మహిళా పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తనిఖీ చేశారు. తనిఖీకు వచ్చిన డీఎస్పీకి సీఐ శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ముందుగా రిసెప్షనిస్ట్ గది, రికార్డుల గది పరిశీలించారు. అనంతరం వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటి పురోగతిని సీఐని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరేలా, ముందుగా కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ఆ తర్వాత వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయాలన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీలు చేశామని డీఎస్పీ తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కుంటాల, నవంబర్ 8 : సూర్యాపూర్ గ్రామ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ముథోల్ తాలూకా ఎస్సీ వ్యతిరేక పోరాట సమితి ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్ తెలిపారు. అధ్యక్షుడిగా సాయినాథ్, ఉపాధ్యక్షుడిగా ఏ రాజన్న, కోశాధికారిగా ఏ రవి, గౌరవాధ్యక్షుడిగా రమేశ్ ఎన్నికైనట్లు తెలిపారు.

మోకుదెబ్బ జిల్లా కార్యవర్గంలో చోటు

కుంటాల, నవంబర్ 8: మోకు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఓలా గ్రామానికి చెందిన బిల్లోల శరత్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిల్లోల శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఇరువురిని మండల వాసులు అభినందించారు.

బీసీ జాగృతి సేన అధ్యక్షుడిగా అక్షయ్

దొంతుల అక్షయ్

కుభీర్, నవంబర్ 8: బీసీ జాగృతి సేన మండలాధ్యక్షుడిగా కుభీర్‌కు చెందిన దొంతుల అక్షయ్‌ను నియమించారు. తనపై నమ్మకముంచి మండల బాధ్యతలు అప్పగించిన జిల్లా పదాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అక్షయ్‌ను బీసీ సంఘాల ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు.

విద్యార్థులు పఠన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

లక్ష్మణచాంద, నవంబర్ 8: విద్యార్థులు పఠన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి అశోక్‌వర్మ పేర్కొన్నారు. శుక్రవారం రాచాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదర్శ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రూంటూ రీడ్ మండల కోఆర్డినేటర్ గోవర్ధన్ నాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ దిలీప్, లక్ష్మణచాంద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజునాయక్, జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు రేపు సీసీఐ కొనుగోళ్లు బంద్

కుభీర్, నవంబర్ 8 :కుభీర్‌లోని సీసీఐ కేంద్రంలో శని, ఆదివారం కొనుగోళ్లు బంద్ చేస్తున్నామని రైతులు ఈవిషయాన్ని గమనించి సహకరించాలని ఏఎంసీ కార్యదర్శి కోడి గంగన్న ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి యథావిధిగా పత్తి కొనుగోలు

ఎదులాపురం, నవంబర్ 8: ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో శనివారం పత్తి కొనుగోలు సీసీఐ, ప్రైవేట్ ద్వారా యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ పత్తిని కేంద్రాలకు తీసుకురావాలని పేర్కొన్నారు.

11న ఉచిత గ్రహణ మొర్రి వైద్య శిబిరం

ఎదులాపురం, నవంబర్ 8: ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఔట్ పేషెంట్ బిల్డింగ్ రెండో అంతస్థు నంబర్ 46లో ఈ నెల 11వ తేదీన ఆర్‌బీఎస్‌కే, డైస్ ఆధ్వర్యంలో 0-18 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఉచిత గ్రహణ మొర్రి వైద్య శిబిరం ఏర్పాటు చేసిట్లు డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త డాక్టర్ వైసీ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రహణమొర్రి బాధితులకు హైదరాబాద్ ఏవీఆర్ దవాఖాన వైద్యులు పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. ఈ వైద్యశిబిరాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతు నాగలి విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

ఖానాపూర్ టౌన్, నవంబర్ 8 : ఖానాపూర్‌లోని మున్నూరు కాపు సంఘం భవనం వద్ద ఆదివారం నిర్వహించనున్న రైతు నాగలి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తిమ్మాపూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రవీందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. మున్నూరు కాపు కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బీసీ రాజన్న, నిమ్మల రమేశ్, సిరిపురం నాగరాజు, దయానంద్, లక్ష్మణ్, శ్రీనివాస్, గంగాధర్, ప్రదీప్, సందీప్, రాజేందర్ పాల్గొన్నారు.

నిర్మల్ డీఆర్‌వోగా రత్న కళ్యాణి

బాధ్యతలు స్వీకరిస్తున్న డీఆర్‌వో రత్నకళ్యాణి

నిర్మల్ అర్బన్, నవంబర్ 8:నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి రెవెన్యూ అదికారి (డీఆర్‌వో)గా నిర్మల్ ఆర్డీఓగా విధులు నిర్వహిస్తున్న రత్న కళ్యాణి శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన భుజంగ్‌రావ్ స్థానంలో ఆమె అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు కలెక్టరేట్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

దివ్యాంగుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలి

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 8 : నిర్మల్‌లో దివ్యాంగుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు శుక్రవారం కలెక్టర్ అభిలాష అభినవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. పాత తహసీల్ కార్యాలయం పక్కన ఉన్న స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఇక్కడ నాయకులు సాయన్న, ప్రవీణ్‌కుమార్, భగవాన్, ముత్యం, రాజేశ్వర్, సత్యనారాయణ, భూమేశ్, శ్రీనివాస్, చిన్నక్క, సౌమ్య ఉన్నారు.

నల్లా కనెక్షన్ ప్రారంభం

ఎదులాపురం, నవంబర్ 8 : విద్యార్థుల దాహార్తి తీర్చడానికి నల్లా కనెక్షన్ ప్రారంభించామని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో నల్లా కనెక్షన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అతికిబేగం, నిర్వహణ సిబ్బంది షరీఫ్మ, వనిత, వినోద, సుదర్శన్, కవిత, రమేశ్ పాల్గొన్నారు.

కులగణన సర్వేలో కార్యదర్శులదే కీలక పాత్ర

ఇంద్రవెల్లి, నవంబర్ 8: కులగణన సర్వేలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలంగాణ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు జోన్‌పల్లి సంజీవరావ్, ప్రధానకార్యదర్శి బోర్లకుంట దుర్గయ్య అన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్యుమరేటర్‌గా విధులు నిర్వహిస్తూనే మిగతా ఎన్యుమరేటర్లకు పూర్తి సహకారం అందిస్తూ గ్రామాల పరిస్థితులపై సమగ్రహ సమాచారం అందిస్తూ సర్వేలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు పడుతున్న కష్టాలను ప్రభుత్వం గుర్తించి అన్ని రకాల ప్రోత్సహించాలని కోరారు.

విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి

ఇంద్రవెల్లి, నవంబర్ 8 : రైతులు బావులపై ఏర్పాటు చేసిన విద్యుత్ మోటర్లతో పాటు బోర్ మోటర్లకు తప్పకుండా కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఈ చౌహాన్ జైవంత్‌రావ్ అన్నారు. శుక్రవారం అంజి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పోలంబాట కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ చేన్లకు వెళ్లి రైతులకు విద్యుత్ వినియోగంతో పాటు విద్యుత్ షాక్ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ సుభాష్, ఏఈ రోహిదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/s Shriram Finance Ltd, Branch: Bhainsa had agreed to accord Loan to Bhosle Anusaya W/o Bhosle Pothaji, Age 34 Yrs, Occ: Business, R/o.2-21/2, Chintalbori (V), Bhainsa (M), Nirmal (Dist) by mortgage of the schedule referred property of Bhosle Anusaya W/o Bhosle Pothaji. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within 5 days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Open Plot No.67 in Sy No.219/1/3 total admeasuring 1200.00 Sq..fts equals to 133.33 Sq.yds is equals to 111.47 Sq.Mtrs situated at Nearest H.No.4-3-1b/434/2A, Bhainsa Town and Mandal, Nirmal District, within the limits of Municipality Bhainsa, under the jurisdiction of Registration Sub Dist:Bhainsa, Registration District Adilabad.

Boundary as: East : Plot No.53, **West :** 30' Wide road, **North :** Plot No.66, **South:** 30' Wide road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

ఎదులాపురం, నవంబర్ 8 : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా తమ పేరు నమోదు చేసుకోవాలని ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలలో రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులను వేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. రంగోలిలో గెలుపొందిన వారికి త్వరలోనే బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్, వైప్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళా మృతి

ఎదులాపురం, నవంబర్ 8: మహారాష్ట్ర కిన్వట్ తాలూకా నిష్పూర్ గ్రామానికి చెందిన కేంద్రి రానుబాయి (79) రిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు టూటౌన్ ఎస్ఐ ముకుంద్‌రావ్ తెలిపారు. మూడు నెలల కిందట కేంద్రి రానుబాయి కొడుకు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతి చెందాడు. కొడుకు లేడన్న బాధతో ఈనెల 6వ తేదీన ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు తాగింది. దీంతో కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్ఐ తెలిపారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీల హక్కుల సాధనకు కృషి

లక్ష్మణచాంద, నవంబర్ 8: బీసీ, ఎస్సీ, ఎస్టీ హక్కుల సాధన కోసం ధర్మ సమాజ్ పార్టీ కృషి చేస్తున్నదని ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యుడు రామగిరి రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ అధినేత విశారదన్ మహారాజ్ 15వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయనున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సొన్న భూమేశ్, ప్రవీణ్, శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

రేషన్ కార్డులు మంజూరు చేయాలి

తలమడుగు, నవంబర్ 8 : కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని బీజేవైఎం మండలాధ్యక్షుడు దాతాజీ కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉపసంఘం, కమిటీలు అంటూ రేషన్ కార్డులు ఇవ్వకుండా మభ్య పెడుతుందన్నారు. వెంటనే కొత్త కార్డుల జారీతో పాటు మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED HELPERS

jobs Apply Now!

★ హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు ''హెల్పర్లు'' కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.

NT-335863_All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

డైనేజీ, సీసీ రోడ్డు పనులు ప్రారంభం

డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్

ఖానాపూర్, నవంబర్ 8: ఖానపూర్‌లోని అంబేద్కర్‌నగర్‌లో శ్మశాన వాటి, మున్సిపల్ పార్కు ఎదుట ఎంసీకే లోగోతో పాటు పలు వార్డుల్లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, వైస్ చైర్మన్ సంతోష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

దస్తురాబాద్(కడెం), నవంబర్ 8: అంబారిపేట్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఖానాపూర్ వెడ్మా బొజ్జు పటేల్ శుక్రవారం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు ప్రారంభం

పత్తి కొనుగోళ్లను ప్రారంభిస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

సారంగాపూర్, నవంబర్ 8: సారంగాపూర్‌లోని పడిగెల కేదారినాథ్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే కౌట్ల(బీ) శాంతినగర్ నుంచి అడెల్లి తండా వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌హాది, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావు, బీజేపీ మండలాధ్యక్షుడు విలాస్, నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

ఉట్నూర్ రూరల్, నవంబర్ 8: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ అన్నారు. శుక్రవారం లక్కారం గ్రామం నుంచి ప్రారంభమైన పండరిపూర్ విఠల్ రుక్మిణి పల్లకీ శోభాయాత్రలో జడ్పీమాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్‌తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమలో తుకారాం మహారాజ్, విఠల్ మహారాజ్, మారుతి మహారాజ్, రవి నాయక్, అశోక్, రమేశ్, పోశన్న, భక్తులు పాల్గొన్నారు.

జైనథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

జైనథ్, నవంబర్ 8: జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అల్లూరి అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా సావాపురే విలాస్, డైరెక్టర్లు బాస సంతోష్, యెల్మ రాంరెడ్డి, ఆశక్క, మహమూద్, నిమ్మల ప్రభాకర్, నారకట్ల స్వామి, మడావి చంద్రకాంత్, గౌర్‌కర్ సీతారాం, విక్రాంత్ కుమార్, కేతన్, తునికివార్ రాజన్న, సాదలి రామన్న, తుడుం రాములు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మధుకర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

ఎదులాపురం, నవంబర్ 8 : ఈ నెల 9 నుంచి ప్రారంభంకానున్న ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సంబంధిత సర్వే నిర్వహిస్తున్న మండల టీమ్‌లతో శుక్రవారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎక్కడ కూడ పొరపాట్లకు, తప్పులకు తావివ్వకుండా సరైన సమాచారాన్ని ఫారంలో నమోదు చేయాలని స్పష్టం చేశారు. సమగ్ర ఇంటిం